క్లుప్తంగా

ఒడియా భాషాభివృద్ధికి కృషి


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రతినిధులు

ఇచ్ఛాపురం: ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న ఒడియా మైనారిటీ ప్రజల మాతృభాష ఒడియా అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామని ఒడియా లింగ్విస్టిక్ మైనారిటీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీ అన్నారు. స్థానిక బ్రాహ్మణవీధిలోని ఒడియా ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం ఒడిశాకు చెందిన ఉత్కల్ సమ్మేళన్ వారు అందజేసిన 'మధు బర్ణబోధ' అనే పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో డీఐ దుర్గాప్రసాద్ చౌదరి, ఉత్కల్‌సమ్మేళన్ కోశాధికారి బీమసేన్ మహాపాత్రో, గంజాం శాఖా ప్రధాన కార్యదర్శి దీనబంధు శ్రీపల్లవ, ఏపీ ఒడియాటీచర్స్ అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి, ఉత్కల్‌సమ్మేళన్ సూపర్‌వైజర్ విద్యాధర బెహర పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి


మంత్రికి వినతిపత్రం అందిస్తున్న పద్మావతి

కవిటి: మండలంలోని బొరివంకలో జీర్ణావస్థకు చేరిన శ్రీరామలింగేశ్వర ఆలయం పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏపీ కళింగ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బెందాళం పద్మావతి కోరారు. పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ సూచన మేరకు గురువారం విజయవాడలో ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను కలిసి వినతిపత్రం అందించారు. వందేళ్ల చరిత్రకలిగిన ఆలయాన్ని పునర్నిర్మించేందుకు రూ.50లక్షలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందించి సీజీఎఫ్ నుంచి రూ.40లక్షలలు మంజూరుచేసేందుకు హామీ ఇచ్చారని పద్మావతి తెలిపారు.

పేద కుటుంబానికి సాయం


నగదు అందజేస్తున్న సభ్యులు

టెక్కలి: మండలంలోని లచ్చన్నపేటకు చెందిన బోకర ఆనంద్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబం అనాథగా మారింది. విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం సభ్యులు గురువారం రూ.17 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు డాక్టర్ లవకుమార్, డి.శ్రీనివాస్, ఎన్.సింహాచలం, ధర్మవరపు పూర్ణాచారి, ఎం.దుర్గారావు, బి.గణేష్, డి.శ్రీను, ఎం.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్సకు చేయూత


లోకేశమ్మకు సాయం అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొఠారీ గ్రామానికి చెందిన ఇసురు లోకేశమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఒంటరి మహిళా కావడంతో వైద్యానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన కువైట్ వలస కూలీలు స్పందించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు పిట్ట ఆనంద్ రెడ్డి చేతుల మీదుగా బాధితురాలికి గురువారం రూ.15వేలు అందజేశారు.

హరిపురంలో వైద్య శిబిరం


మాట్లాడుతున్న సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ప్రకాశవర్మ

మందస: హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 150 మందిని పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బల్ల లీలాకుమారి, మద్దిల బాలకృష్ణ, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ఉప్పరిపల్లి ప్రకాశవర్మ, గైనకాలజిస్టు ఉప్పాడ స్వరాజ్యలక్ష్మి, తమ్మినాన పాపినాయుడు, పొన్నాడ జ్ఞానేశ్వరి, సిబ్బంది భూపతి విజయలక్ష్మి, తులసి ఈశ్వరమ్మ, శిరీషా, సాప రామారావు, నాయకులు బి.తిరుపతిరావు పాల్గొన్నారు.


సోంపేట: బారువ గ్రంథాలయంలో గురజాడ జయంతి వేడుకలు


ఇచ్ఛాపురం రూరల్: గురజాడ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎం.తోటూరు విద్యార్థులు


సంతబొమ్మాళి: గురజాడ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గ్రంథాలయాధికారి రామకృష్ణ

తెలుగు వెలుగుల జాడ.. గురజాడ

దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటూ వెలుగెత్తి చాటిన మహాకవి గురజాడ అప్పారావు 161వ జయంతిని గ్రంథాలయాలు, విద్యా సంస్థల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన రచనలు, అభ్యుదయభావాలను గుర్తు చేసుకున్నారు. గురజాడ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

\- సాక్షి నెట్‌వర్క్


కవిటి: ఆదర్శపాఠశాలలో గురజాడ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంఈఓ ధనంజయమజ్జి


టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ జయంతి వేడుకలు

భావితరాలకు ఆదర్శప్రాయుడు మజ్జి


మాట్లాడుతున్న తులసీదాసు కుమారుడు త్రినాథ్‌బాబు

మందస: సామాన్య కుటుంబంలో జన్మించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని వరకు ఎదిగిన దివంగత మజ్జి తులసీదాసు భావితరాలకు ఆదర్శప్రాయుడని ఆయన కుమారుడు, ఆర్టీసీ రిటైర్డ్ డివిజనల్ మేనేజర్ మజ్జి త్రినాథ్‌బాబు అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు, మాజీ మంత్రి మజ్జి తులసీదాసు వర్ధంతి సభ మందస పట్టణంలో గురువారం నిర్వహించారు. ఆయన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం మజ్జి తులసీదాసు, శారదలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మజ్జి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ల హేమారావుచౌదరి, మజ్జి బాబూరావు, ఉప్పాడ రాజారావు, పైడి పట్టాభి రామారావు, బేసి శ్యాం, సానా షణ్ముఖరావు, సాసుమాన శ్యాం, రమేష్‌సాహు, కొర్ల నాగేశ్వరరావు, కొర్ల విశ్వనాథం, దుప్పల చలపతిరావు, గుంట కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ శిబిరాన్ని వినియోగించుకోండి


శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఈశ్వరరావు

ఇచ్ఛాపురం రూరల్: అందరికీ ఆధార్ కార్డు ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు అన్నారు. అరకబద్రలో జరుగుతున్న ఆధార్ శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఈ నెల 23 వరకు నిర్వహించే ఈ క్యాంపుల్లో ఆధార్‌లో చేర్పులు, మార్పులకు వీలు కలుగుతుందన్నారు.

అర్హులందరికీ ఇంటి స్థలం


సమీక్షలో మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచన మేరకు టెక్కలి నియోజకవర్గంలో పేదలందరికీ వైఎస్సార్ జగనన్న కాలనీలో ఇంటి స్థలం ఉండాలని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలిలోని కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులు, గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులతో గురువారం సమీక్ష నిర్వహించారు. జగనన్న లేఅవుట్‌లు, ఇప్పటి వరకు అందజేసిన ఇంటి స్థలాలు, సాంకేతిక కారణాలతో అందుకోలేని వారి వివరాలు, కొత్తగా అర్హత సాధించిన వారు, పెండింగ్ లబ్ధిదారులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, హౌసింగ్, ఇంజినీరింగ్ సహాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు కె.ప్రవల్లిక ప్రియ, జె.ఈశ్వరమ్మ, కె.చలమయ్య, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

కంచిలి: గోకర్ణపురం గ్రామానికి వెళ్లే మెయిన్ రోడ్డు మార్గంలో రిటైనింగ్ వాల్, కల్వర్టులు శిథిలమై బుధవారం కూలిపోయిన సంగతి తెలిసిందే. దీని స్థానంలో కొత్త గోడను సర్పంచ్ యారడి ఆనందరావు ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. ఈ పనులను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఆయనతోపాటు వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, బేసి రమేష్, కడగల లోకేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హిందీ ప్రదర్శనలు


జానపద కళా ప్రదర్శనలో బాలబాలికలు

కవిటి/ఇచ్ఛాపురం: సమైక్య భారతావని సాధనకు రాచబాటగా రాజభాష హిందీ నిలుస్తుందని వక్తలు అన్నారు. కొత్తకొజ్జీరియా జెడ్పీ ఉన్నతపాఠశాలలో హిందీ పక్షోత్సవాల సందర్భంగా గురువారం బాలబాలికలతో చైతన్యర్యాలీలు, ప్రదర్శనలు చేయించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు. అదే విధంగా, ఇచ్ఛాపురం రైలు నిలయంలో హిందీ టీచర్లు హిందీ పుస్తకాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరంజన్ ఖడంగ, రాంబాబు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యాజమాన్య హక్కుపై హర్షం

టెక్కలి: రాష్ట్ర వ్యాప్తంగా డీ పట్టా భూములపై ఆంక్షలు తొలగించి సుమారు 20 లక్షల మంది రైతులకు యాజమాన్య హక్కు కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్నదాతలు రుణపడి ఉంటారని మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జి.వి.రెడ్డి మాస్టారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్దాలుగా హక్కులు లేకుండా డీ పట్టా భూముల్లో సాగు చేస్తున్న రైతులకు సీఎం విలువైన కానుక అందజేశారని తెలిపారు.

మహిళా బిల్లుపై హర్షం

కంచిలి: పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి 33 శాతం మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించడానికి సన్నాహాలు చేయడం పట్ల అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా ప్రచార కమిటీ కన్వీనర్ డాక్టర్ సీపాన గుణవతి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

సన్నిధానం.. అన్నదానం..నిమజ్జనం

వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో వాడవాడలా ఆధ్యాతిక వాతావరణం వెల్లివిరుస్తోంది. పలుచోట్ల గణనాథుడికి కుంకుమ పూజలు నిర్వహిస్తుండగా, మరికొన్ని చోట్ల అన్నదానం చేస్తున్నారు. ఇంకొన్నిచోట్ల నిమజ్జనోత్సవం జరిపిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

\- సాక్షి నెట్‌వర్క్


ఇచ్ఛాపురం: దాసన్నపేట కూడలిలో మహాగణపతి


కంచిలి: చేపల మార్కెట్ వద్ద పూజలందుకుంటున్న వినాయకుడు


కోటబొమ్మాళి: గొల్లవీధిలో పూజలందుకుంటున్న గణనాథుడు


ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో భజనా కాలాక్షేపం


కవిటి: కొత్తపుట్టుగలో వేలంలో లడ్డూ దక్కించుకున్న ఆనందంలో భక్తులు


వజ్రపుకొత్తూరు రూరల్: శివసాగర్ తీరంలో యువత సందడి


కాశీబుగ్గ: డిగ్రీ కళాశాల రోడ్డులో అన్నదానం


ఇచ్ఛాపురం రూరల్: నిమజ్జనం కోసం వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న యువకులు


నందిగాం: గణేష్ కాలనీలో గణేష్ మండపం వద్ద సామూహిక కుంకుమ పూజలు

ఘనంగా ఆశా వర్కర్ల దినోత్సవం


కేక్ కట్‌చేస్తున్న సిబ్బంది

కంచిలి: మఠం సరియాపల్లి పీహెచ్‌సీ పరిధిలో గురువారం ఆశా వర్కర్ల దినోత్సవం నిర్వహించారు. ఏఎన్ఎం గాయత్రి, ఎంఎల్‌హెచ్‌పీ రిస్కిల్లా కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు సుశీల తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌లో లోపాలు సరిచేయాలి

టెక్కలి: ఎంబీబీఎస్ రెండో విడత కౌన్సిలింగ్ ప్రక్రియలో లోపాలు సరిచేసి సజావుగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యకర్మంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి.పరమేశ్వర్రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు కె.మధుసూదన్, నియోజకవర్గ ఇన్‌చార్జి సిహెచ్.దిలీప్, మహిళా ప్రతినిధులు టి.కవిత, సరోజిని తో పాటు వెంకట్రావు, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం


గడప-గడపలో పాల్గొన్న సమన్వయకర్త దువ్వాడ వాణి

నందిగాం: సంక్షేమం, అభివృద్ధే గీటురాయిగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం బడగాం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లు అందజేశారు. అన్ని వర్గాలకు మేలు చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూన శాంతారావు, జేసీఎస్ ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, తమిరె ఫాల్గుణరావు, తమిరె బలరాం, రేగల కూర్మారావు, వెంకటరావు, రమేష్, గంగాధర్, వాసుదేవ నాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ ఫలాలు


కొత్తకొజ్జీరియాలో పథకాల కరపత్రాలు అందిస్తున్న పిరియా విజయ, సాయిరాజ్

కవిటి: రాష్ట్రంలో పేదప్రజల కష్టాలు తీరుస్తూ గడపగడపలో సంతోషమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. కొజ్జీరియా పంచాయతీ కొత్త కొజ్జీరియాలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణపతి ఉత్సవాల్లో పాల్గొని సీఎం పేరిట అర్చన చేయించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారాల్ని సూచిస్తూ సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో కవిటి ఎంపీడీఓ పి.సూర్యనారాయణ, మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్, యూత్ కన్వీనర్ వై.అశోక్, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్ నీలు, పద్మనాభం, పిట్ట దేవేంద్రరెడ్డి, మురపాల లచ్చయ్య, ఇచ్ఛాపురం మండం జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తం, బదకల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం


యూనిఫాం పంపిణీ చేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ పురపాల సంఘం పరిధిలో పారిశుధ్య కార్మికులకు గురువారం మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కమిషనర్ టి రాజగోపాలరావు చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివరామలక్ష్మి, సచివాలయ సెక్రటరీలు, రూట్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం


మందస: ప్రచారజాతాలో మాట్లాడుతున్న యూటీఎఫ్ నాయకులు

మందస/టెక్కలి రూరల్/ఇచ్ఛాపురం: హరిపురం, టెక్కలి, ఇచ్ఛాపురంలలో గురువారం యూటీఎఫ్ స్వర్ణోత్సవ ప్రచారజాత నిర్వహించారు. యూటీఎఫ్ పతాకాన్ని పూర్వపు జిల్లా కార్యదర్శి గుంట కేశవరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్, ప్రతినిధులు లక్ష్మీరాజా, చౌదరి రవీంద్ర, రెడ్డి మోహనరావు, బొడ్డేపల్లి మోహనరావు, గొంటి గిరిధర్, ఎం.వాగ్దేవి, పి.అప్పారావు, ఎస్.కిషోర్, ఆర్.పరమేశ్వరరావు, గుంట కోదండరావు, గున్న రమేష్, జగదీశ్‌బడిత్యా, సోమేశ్వరరావు, ఈశ్వరరావు, కొండలరావు, మాధవరావు, సోమేశ్వరరావు, జి.ఉమారాజ్, టెక్కలి మండల శాఖ అధ్యక్షుడు డి.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటబొమ్మాళి: కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో కొత్తపల్లి, సరియాపల్లి, దంత, కురుడు, బావాజీపేట, రామేశ్వరం, రామయ్యపేట, చౌదరికొత్తూరు తదితర గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కోటబొమ్మాళి ఏఈ బి.వి.సురేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

నారీ భేరిని విజయవంతం చేయాలి



కాశీబుగ్గ: ఢిల్లీలో జరగనున్న నారీ భేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐద్వా నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పలాస కాశీబుగ్గలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎస్.ఢిల్లీశ్వరి, జన్ని భాగ్యలక్ష్మి, రమణమ్మ, పద్మ, శాంతి, భారతి, లతకుమారి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత లీగ్‌పై అవగాహన

ఇచ్ఛాపురం: ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0పై ఇచ్ఛాపురం ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం శానిటరీ ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) ఉపేంద్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.విశ్వనాథం, సచివాలయ, శానిటేషన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

కంచిలి: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ చల్లా శ్రీనివాసరెడ్డి సిబ్బందికి సూచించారు. డి.జి.పురం సచివాలయం పరిధిలో చేపడుతున్న సర్వేను గురువారం పరిశీలించారు. సర్వేలో పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎంలు, వలంటీర్లు పాల్గొన్నారు.

30లోగా ఈ-క్రాప్ నమోదు చేయాలి



కాశీబుగ్గ: ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను ఈ నెల 30లోపు పూర్తి చేయాలని పలాస మండల వ్యవసాయాధికారి కె.పోలారావు అన్నారు. రైతుభరోసా కేంద్రాలు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో గురువారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 9437 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా ఇప్పటి వరకు సుమారు 7600 ఎకరాల్లో ఈ-క్రాప్, ఈకేవైసీ పూర్తయ్యిందన్నారు. సచివాలయంలో అక్టోబర్ 5 నుంచి 10 వరకు సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు. సమావేశంలో ఏఈఓలు పాపారావు, శారద తదితరులు పాల్గొన్నారు.

